# పేగుకాలిన వాసన

క । థ । లు



ఎ.ఎన్.జగన్నాథశర్మ

**అ**యలసోమయాజుల నీలకంఠేశ్వర (ఎ.ఎన్)
జగన్నాథశర్మ 13.4.1956లో పార్వతీపురంలో
జన్మించారు. చిన్ననాటి నుండి కథల పట్ల మమకారం
పెంచుకున్న ఈయన పదిహేనవ ఏటనే కథలు
రాయడం ప్రారంభించారు. ఇప్పటి వరకు సుమారుగా
అయిదువందల కథలు రాశారు. వీరి రాజధాని కథలు
(యువ మాసపత్రిక), మా ఊరి కథలు (పల్లకి వార
పత్రిక), అగ్రహారం కథలు (ఆదివారం ఆంధ్ర జ్యోతి)
పాఠకుల ఆదరణ పొందాయి. కథలతో పాటు
అగ్రహారం, శౌర్యచక్ర, చార్మినార్, ఇక్క డంతా క్షేమం,
ఛానెల్ 18 నవలలు రాశారు. సినిమా, టి.వి.
రచయితగా కూడా వీరు ప్రసిద్ధులు.

**అరణి, అనీలజ, నీలకంఠాచార్య వీరి కలం పేర్లు.**

అనేక ప్రపంచ ప్రఖ్యాత కథలను వీరు తెలుగులోకి
అనువదించారు. వీరు అనువదించిన ప్రపంచ జానపద
కథలు 'పాలపిట్ట', కథాసంకలనం 'పేగు కాలిన
వాసన' ఇటీవల విడుదలై విశేష ఆదరణ పొందాయి.
ప్రస్తుతం వీరు ఆంధ్రజ్యోతి ప్రచురణ 'నవ్య' వీక్లికి
సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు.

# ఒకమాట

**జ**గన్నాథశర్మ కథలు చదవడం ఉద్వేగపూరిత అనుభవం. వెంటాడే కవిత్వమే కాదు, వెంటాడే కథలుంటాయనడానికి శర్మగారి కథలే ఓ దాఖలా. వారి కథల్ని ఇష్టంగా మళ్ళీ మళ్ళీ చదువుకున్న సందర్భాలున్నాయి. మొదలుపెడితే వాక్యాల వెంట పరుగులు పెడతాం. లోపలి ప్రపంచంలో చెలరేగే కల్లోలాలకి పట్టుతప్పి పోతాం. ఎక్కడికెళ్ళినా, ఏం చేస్తున్నా అలజడికి లోనవుతాం. కథల్లోని సన్నివేశాల, పాత్రల భావోద్వేగాలు నిలువునా కుదిపివేస్తాయి. నిలకడగా ఉండలేని తనమేదో ఆవరిస్తుంది. ఇప్పుడు ఈ కథలని మళ్ళీ చదివితే తిరిగి అదే అనుభవం. అంతే తాజాదనం, ముప్పిరిగొనే మిశ్రమానుభూతుల పరంపర.

తొంభైల తొలినాళ్ళలో ఆయన రాసిన కథలకు తొలి పాఠకుణ్ణి. కొన్ని కథల ఇతి వృత్తాలకు శ్రోతని. తను రాయబోయే కథ నడకని ఆసక్తిగా, ఆకర్షణీయంగా చెబుతుంటే ముగ్ధుడినయిపోయేవాణ్ణి. ముచ్చటపడేవాణ్ణి. తన కథాకథన రహస్యాల్ని ఆయన చెప్పకనే చెబుతుంటే విస్మయంగా చూసేవాణ్ణి. కథని ఎలా రాయాలో మాత్రమే కాదు, ఎలా చదవాలో కూడా వారితో సంభాషణలో తెలిసింది. ఆ రోజుల్లోనే శర్మగారి కథలు చదువుతుంటే వీటిని ఒక పుస్తకంగా తీసుకురావాలన్న తపన వుండేది. అదొక కల. గాఢమైన కల. అది ఇప్పుడు ఇలా తీరే అవకాశం ఆనందదాయక సందర్భం. జగన్నాథశర్మ కథలని, తెలుగు కథ చదివే అలవాటున్న వారందరి దరి చేర్చడమే ఈ ప్రయత్న ఉద్దేశం. తన కథల్ని పుస్తకరూపంలో తీసుకొచ్చే అవకాశం ఇచ్చినందుకు జగన్నాథశర్మకి ధన్యవాదాలు. కథా సాహిత్య పాఠకులకు ఇది అపురూప కానుక.

– *గుడిపాటి*

# పేగు కాలిన వాసన

## కథలు

ఎ.ఎన్. జగన్నాథశర్మ

పాలపిట్ట బుక్స్
హైదరాబాద్

**PEGU KAALINA VAASANA** (Selected Short Stories)

---

*by*

**A.N. JAGANNADHA SHARMA**

*mobile : 99854 67222,*

*jagannadhasharma@gmail.com*

© : Author

*First Edition* : February 2010

*For Copies* : **Palapitta Books**
# 16-11-20/6/1/1
403, Vijayasai Residency
Saleemnagar, Malakpet
Hyderabad - 500 036
Cell : 98487 87284
*palapittabooks@gmail.com*

*Cover designed by* : Ramanajeevi

*Layout designed by* : K. Rama Krishna

*Printed at* :

*Paperback Edition* : **Rs. 125/-**

*Library Edition* : **Rs. 200/-**
$ 10

నా
రమణికి
ప్రేమతో...

**ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్**
**శ్రీ వేమూరి రాధాకృష్ణగారికి ప్రత్యేక కృతజ్ఞతలు.**

ఇన్నాళ్ళకు ఇన్నేళ్ళకు ఈ పుస్తకం ఇలా వచ్చేందుకు
శ్రద్ధ తీసుకున్న మిత్రుడు సుంకోజి దేవేంద్రాచారికి,
సర్వశ్రీ సి. వెంకటేష్, గుడిపాటి, రమణజీవి,
పాత్రికేయ, రామకృష్ణకు కృతజ్ఞతలు.

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నాన్నంటే! | ..... | 09 |
| 2. | పట్టా మీది నాణెం | ..... | 15 |
| 3. | నొసటి సూరీడు | ..... | 24 |
| 4. | ఓనమాలు | ..... | 30 |
| 5. | నిప్పుబొమ్మ | ..... | 36 |
| 6. | పయనించే ఓ చిలుకా | ..... | 46 |
| 7. | గాజుపెంకులు | ..... | 57 |
| 8. | అన్నదాతా! సుఖీభవ! | ..... | 65 |
| 9. | పేగు కాలిన వాసన | ..... | 74 |
| 10. | ఉద్ధరిణి | ..... | 85 |
| 11. | ఎర్రనీళ్ళ వాన | ..... | 97 |
| 12. | మార్నింగ్ గ్లోరీ | ..... | 104 |
| 13. | గూడు బండిలో నాన్న | ..... | 116 |
| 14. | మళ్ళీ ఖాళీ ఆకాశం | ..... | 123 |
| 15. | గుండె తోటలో నీలిగోరింట! | ..... | 133 |
| 16. | చుక్కెదురు | ..... | 148 |
| 17. | చేతులు తెగిన హృదయం | ..... | 157 |
| 18. | శవం | ..... | 164 |
| 19. | గాంధీ | ..... | 180 |
| 20. | వాన వెలిసింది | ..... | 192 |
| 21. | మధ్యతరగతి చావు | ..... | 198 |
| 22. | తెగి పడిన పావురం రెక్క | ..... | 205 |
| 23. | ఓ కృష్ణమూర్తి రాత్రి | ..... | 220 |
| 24. | పండా | ..... | 229 |

# నాన్నంటే!

**నా**న్నంటే ముద్దు! నాన్నంటే మెరుపు! నాన్నంటే స్పర్శ! నాన్నంటే సువాసన!

నాన్నని గురించి నాకంతే తెలుసు. నాకు ఏడెనిమిదేళ్ళ వయసున్నప్పుడు, నాన్న వయసెంతన్నదీ నాకు తెలియదు గాని, నాన్న పొట్టిగా ఉండేవారు. గుమ్మడి గింజలా పచ్చగా ఉండేవారు. గావంచాను చుట్టుకొని, పైన లాల్చీ ధరించేవారు.

వేడి శరీరమట! యవ్వనం నాటికే నాన్న తల నెరిసిపోయిందట! అమ్మ చెప్పింది. ఫలితంగా శిరసు మీద మేఘ శకలాల్ని ఉంచుకున్నట్టుగా తెల్ల తెల్లని పొడుగాటి శిరోజాలతో చూడ ముచ్చటనిపించే వారాయన.

నాన్న పుట్టి, కను విప్పి, నాన్నమ్మను చూడనే లేదట! నాన్నమ్మ కనుమూసిందట! తాతయ్యే నాన్నను పెంచి, పెద్ద చేశారని అంటుందమ్మ. అమ్మను, నాన్నకి ముడి వేసి, తాతయ్య స్వర్గస్తులయ్యారనీ చెప్పింది.

పెళ్ళయిన మూడేళ్ళకి అక్క పుట్టింది. తరువాత నేను పుట్టాను. నేను పుట్టిన మూడేళ్ళ వరకు నాన్న మంచిగా ఉండేవారట! దగ్గరుండి, వ్యవసాయాన్ని చూసుకునేవారట! ఇంటి పట్టునుండే వారట! పెరట్లో పొట్ల పాదును వేసేవారట! మల్లె మొక్కలను నాటేవారట! ముద్ద బంతి పూల నడుమ, వొద్దికగా నిలిచేవారట!

తరువాత ఏమయిందని అంటే అమ్మ అక్కుళ్ళు బుక్కుళ్ళుగా రోదించడమే గాని, ఏమీ చెప్పేది కాదు. రెట్టించి అడిగితే 'కథా ఏమిటి' అని విసుక్కునేది. నాన్నంటే కథని అమ్మకి తెలియదు పాపం!

వ్యవసాయంతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్న వ్యాపారం చేసేవారట! కొండ కోనల్లో నివసించే కోయ దొరల నుంచి కరక్కాయలు, ఇండుప్పిక్కలు, వనమూలికలు, తేనె కొనుగోలు చేసి, ఇక్కడ మా ఊరిలో వాటిని అమ్మజూపేవారట! లాభం సంగతలా ఉంచితే, ఆ వ్యాపార వ్యవహారం వల్ల నాన్ననే, అమ్మ నష్టపోవాల్సి వచ్చిందంటుంది.

నాకు, నాలుగేళ్లు వయసున్నప్పుడు, మా ఇంటి మీదికి ఖాకీ కాకులు దాడి చేశాయట! నాన్నని ప్రశ్నలతో పొడుచుకు పొడుచుకు తిన్నాయట! నాన్న పుస్తకాల్ని ముక్కున కరచి పట్టుకు పోవడమే గాక, నాన్నని చుట్టుముట్టి లాక్కుపోయాయట!

'ఎందుకు లాక్కు పోయాయవి' అనడిగితే కారణాలు చెప్పదమ్మ. కన్నీళ్లిడుతుంది.

'పురాణమా! ఏమిటి' అంటుంది.

నాన్నంటే పురాణమని పిచ్చి తల్లికి తెలియదు!

ఆస్తినంతటినీ అమ్మి, కాకుల బారి నుంచి నాన్నని రక్షించుకుందామను కుందటమ్మ. అయిన వాళ్లని సంప్రదించిందట కూడా! కానీ వీలు పడనీయక, కాకి గూడు లోంచి తప్పించుకొని కొండల్లోనికి నాన్న పారిపోయారట! ఓ సంవత్సర కాలం కన్పించనే లేదట! నాకప్పటికి అయిదేళ్ల వయసట!

బళ్ళోవేశారు నన్ను. 'న' కు దీర్ఘమిస్తే 'నా' 'న' కింద 'న' రాస్తే 'న్న' 'నాన్న' అని రాత్రి వేళల అక్క నాకు పాఠాలు చెబుతూంటే, ముక్కెగ బీలుస్తూ మవునంగా అమ్మ కరగిపోయేది.

'అదేం పాఠమే' అనేది.

నాన్నంటే పాఠమని తెలుసుకోలేని వెర్రి బాగుల్దమ్మ!

ఒకానొక రాత్రి నా బుగ్గల మీద పెదవులూనిన స్పర్శ కలిగింది. మరుక్షణంలో గరకుతనం తగిలి గిలిగింతలొచ్చాయి. కను విప్పి చూద్దునో! అమ్మ హరికెన్ లాంతరు ఎత్తి పట్టి నిలిచి కన్పించింది. ఓ పక్క అమ్మ అలా నిలిచి ఉంటే, మరో పక్క పొట్టిగా గుమ్మడి గింజలా పచ్చగా, గావంచాను చుట్టుకుని ఉన్న వేరెవరో నిలిచి ఉన్నారు. నిద్ర చెదిరిపోయింది. లేచి మంచమ్మీద కూర్చున్నాను.

'ఎవరమ్మా' అడిగాను. జవాబు చెప్పలేదమ్మ. చిరునవ్వు నవ్వింది. నన్ను తన వొడిలో కూర్చో బెట్టుకున్నారాయన. 'ఏం చదువుతున్నావు' అనడిగారు.

'ఒకటో తరగతి' అని చెప్పాను.

'వాడికి వారాల పేర్లన్నీవచ్చు' అన్నదక్క.

'నిజమా' ఆశ్చర్య పోయారాయన. కళ్ళు పెద్దవి చేసి, నన్ను మెచ్చుకోలుగా చూశారు.

'చెప్పనా' అడిగాను. ఆయన చెప్పమన్నట్టు తలూపారు.

'ఆదివారమొకటి, సోమవారం రెండు, మంగళవారం మూడు, బుధవారం

నాలుగు, గురువారం అయిదు, శుక్రవారం ఆరు, శనివారం ఏడు. ఈ ఏడున్నూ వారముల పేర్లు' అని వల్లించాను. సంబరపడ్డారాయన. సందిట మరింతగా నన్ను బిగించారు. ముద్దులిడారు. ఆయన పెదవులు గమ్మత్తయిన వాసన వేశాయి. మళ్ళీ మళ్ళీ బుగ్గన ముద్దులిడితే బాగుణ్ణనిపించింది.

అమ్మ వేరుసెనగకాయలు వేచి తెచ్చింది. చేటలో పోసి ఉంచింది. ఇంత బెల్లమ్ముక్కను కూడా చెంతనుంచింది. 'తింటావా' అడిగారాయన.

'అపరాత్రి వేళ తిన్నది, అరగించుకోలేడు! వాడికొద్దులెండి' అన్నదమ్మ. వొలిచి, వేరుసెనగ పలుకులు గుప్పిళ్లుగా ఆయనకి అందించసాగింది. ఓ చేత్తో నా తల నిమురుతూ కూర్చున్నారాయన. నిద్ర కమ్ముకొస్తుంటే ఆయన గుండెలపై వొరిగి వెచ్చ వెచ్చగా నిద్రపోయాను. తెల్లారి లేచి చూసే సరికి ఆయన వళ్ళో లేను నేను. యథాప్రకారం మంచమ్మీద ఉన్నాను.

'రాత్రి వచ్చిందెవరే' అడిగానమ్మను.

'ఎవరొచ్చారు? ఎవరూ రాలేదే' అన్నదమ్మ. చల్ల చిలికే కవ్వం కోసం వెతుకులాట ప్రారంభించింది.

'పొట్టిగా ఉన్నారు చూడూ! నన్నాయన ముద్దు పెట్టుకున్నారు చూడు! నేనాయన వళ్ళో పడుకున్నాను చూడు, ఆయనొచ్చారు కదే' అంటే..

'కలగని ఉంటావు' అన్నదమ్మ.

'బలే కల' అన్నాన్నేను.

నాన్నంటే కలని అమ్మకి తెలియదు గాక తెలియదు!

ఆ రోజు నన్ను బడికి పంపలేదు. వెళ్తానంటే వద్దంది. వెన్నంటి నన్ను తిప్పుకుంది.

చాలా రోజుల తరువాత ఓ వర్షారాత్రి వేళ మెలకువ వచ్చి చూద్దునో! గుమ్మడి గింజలా పచ్చగా, గావంచాను చుట్టుకుని ఉన్న ఆయనే నన్ను ముద్దిడుతూ మళ్ళీ కనిపించారు. తన గరకు గడ్డం బుగ్గలకు, నా బుగ్గలనదుముకుంటూ కన్పించారు. హరికెన్ లాంతరు వెలుగు ఆయన ముక్కు మీద ప్రతిఫలిస్తోంది. తేరిపార చూశాను. అమ్మ దీపం వొత్తిని తగ్గించేసిందెందుకో! వెలుగుల్ని కుదించి కళ్ళల్లో దాచేసుకుంది.

'బుజ్జిగాడూ! బాగున్నావా' అడిగారాయన.

'వాడికేం? బాగున్నాడు! నిద్రపోవమ్మా! నిద్రపో' అందమ్మ. నన్ను నిద్ర బుచ్చనారంభించింది. కన్ను తెరచి చూస్తున్నానంతా. ఆయన చుట్ట ముట్టించారు.

పొగ వాసనా, ఆయన పెదాల వాసన ఒక్కలా ఉన్నాయనిపించింది. ఊపిరి గట్టిగా పీల్చి ఆ వాసనని గుండెల్లో పట్టి ఉంచుకొని నిద్రలోనికి జారిపోయాను.

వేకువన వర్షం వెలిసింది. నాకు మెలకువ వచ్చింది. ఆయన లేరు. పాలు పితికేందుకు చేతిలో చెంబునుంచుకుని పెరట్లోనికి ఆవు దగ్గరకు వెళ్ళనున్నదమ్మ.

'అమ్మా! రాత్రి బలే కలొచ్చిందే' అన్నాను.

'ఏం కలరా' అనడిగింది.

'పొట్టిగా ఉన్నారు చూడూ, నన్నాయన ముద్దు పెట్టుకున్నారు చూడు...' అని చెప్పుకొచ్చాను.

'కలా పాడా! పిచ్చి పాటా నువ్వూను' అన్నదమ్మ.

నాన్నంటే పాటని అమ్మ ఊహకందలేదు!

శీతాకాలం.

దీపావళి పండగతో చలి దివ్వెల దగ్గర కొచ్చింది. ఆ రోజుల్లో ట్రంకు పెట్టెలో దాచి ఉంచిన రగ్గును తీసి వెచ్చగా ఉంటుందని చెప్పి, కప్పుకుని నిద్రించమని దానిని అమ్మ నాకందించింది. వెల్లకిలా పడుకుని ఆ రగ్గును మీదికి లాక్కున్నాను. తల నిండుగా ముసుగేసుకున్నాను. అప్పుడు రాత్రి వేళలొచ్చే గుమ్మడి గింజలా పచ్చగా, గావంచాను చుట్టుకొని ఉన్న ఆయనే నా దేహాన్నంతా స్పృశిస్తున్నట్టనిపించింది. రగ్గు నీడ ఆయన గూడనిపించింది. ఆ గూడంతా ఆయన పరిమళంతో నిండి ఉన్నట్టని పించింది. ఉచ్ఛ్వాస నిశ్వాసలను హెచ్చు చేసి సరదా పడ్డానానాడు. అమ్మను పిలిచి 'పొట్టిగా ఉన్నారు చూడూ నన్నాయన ముద్దు పెట్టుకున్నారు చూడు.. ఈ రగ్గంతా ఆయన వాసనేస్తోంది' అని చెప్పాను. అమ్మ పక్కన అక్క కూడా నిలిచి ఉన్నదప్పుడు.

'ఆయన ఎవరనుకున్నావు' అన్నదక్క.

'ఎవరే' అడిగాను. ఆత్రంగా లేచి కూర్చున్నాను. చెప్పేందుకు అక్క నోరు తెరిచిందో లేదో...అమ్మ, అక్క ప్రయత్నాన్ని నివారించింది.

'ఎవరయితే నీకెందుకురా! పడుకో! పడుకో' అంది. 'వెధవకి అన్నీ కావాలి' అంది. 'అన్నీ అఖ్కర్లేదే! నాన్నొక్కరే కావాలి' అందామనుకున్నాను అమ్మతో. కోపగించు కుంటుందని మిన్నకున్నాను.

మర్నాడు–

వరండాలో కూర్చుని, ఎండని కాగుతూ అక్క స్వెట్టర్ అల్లుతోంది. సూదుల్ని

చిత్రాతి చిత్రంగా తిప్పుతోంది. ఆటలా ఉందది!

'నాకా' అడిగానక్కని.

'కాదు, నాన్నకి' అన్నది.

'నాన్నెక్కడున్నారే చెప్పవూ' ప్రాధేయపడ్డాను.

దూరంగా కొండల్ని చూపించింది. కొండల్లోంచి ఎగసి వస్తోన్న సూర్యుణ్ణి చూపించింది. చూపించి 'అక్కడ ఉన్నారు' అని నవ్వింది. నన్నాట పట్టిస్తూందను కున్నాను. ఉక్రోషంగా దాని వీపున దబా దబా బాది చేతికందక వీధిలోనికి పరుగెత్తి పోయాను.

తర్వాత్తర్వాత అక్క అల్లుతోన్న స్వెట్టర్ పూర్తి కావస్తూంటే, అది నాన్న కోసమని తెలిసి తెలిసీ దాని చేతుల్ని నా మెడ చుట్టూ వేసుకునే వాణ్ణి. వదులు వదులుగా స్వెట్టర్ చేతులు నా మెడనంటి ఉంటుంటే నన్నెవరో అక్కున చేర్చుకున్నట్టనిపించేది.

నాన్న ఇలా ఉంటారని, అనుకునేందుకు నాన్న ఫొటో కూడా ఇంట్లో లేదు. ఆయనేనాడూ ఫొటో తీసుకోలేదట! తాతయ్య తైలవర్ణ చిత్రం ఉంది. దానిని చూపించి 'అచ్చం ఇలానే ఉంటారు' అన్నదక్క ఓసారి. నాటి నుంచి నాన్నని చూడాలనిపించి నప్పుడల్లా తాతయ్య తైల వర్ణ చిత్రం చూసి మురిసిపోయేవాడిని.

అక్క నాన్న కోసం అల్లుతోన్న స్వెట్టర్ పూర్తయింది. ఆనాడు అక్క సంతోషం అంతా ఇంతా కాదు. స్వెట్టర్ని భుజాల దగ్గర పట్టి నిలిపి, దానిని నిండుగా చూసుకుంది. అమ్మను కేకేసి చూపించింది.

'తీసుకెళ్లి నాన్నకెప్పుడిస్తావు' అడిగాను అక్కని.

'నాన్నే వచ్చి తీసుకుంటారు' అన్నదక్క.

'ఎప్పుడొస్తారే' ఉత్సాహంగా అడిగాను.

'ఎప్పుడో ఒకప్పుడొస్తారు! రాకపోతే రారు! దేవుడా ఏం' అన్నదమ్మ.

నాన్నంటే దేవుడని అమ్మ గుర్తించలేకపోతోంది!

ఓ చలి రాత్రి ఎవరో వచ్చిన అలికిడి. సోకీ సోకని వాసన. నా దగ్గరకి నడచి వస్తూన్న సుగంధాన్ని అమ్మ అడ్డగించింది.

'పలకరిస్తే చాలు! పసిగడుతున్నాడు వెధవ' అన్నది. స్పష్టాస్పష్టంగా విన వచ్చాయా మాటలు. తర్వాత మరేమీ వినరాలేదు. నిద్రలో నిండుగా కూరుకు పోయాను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=153**